# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 319 పేజీలు - 6 బుధవారం 09 అక్టోబర్ 2024



**విలేకరులు కావలెను**

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు ప్రాధాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## త్వరలో విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ

- యధావిధిగా ప్రమోషన్లు కల్పిస్తున్నాం
- లైన్‌మెన్లు సరిగా పనిచేసి మన్నన పొందాలి
- విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్
- ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ సిఎం భట్టి సమీక్ష



**తొలి అక్షరం/ఖమ్మం,అక్టోబర్ 8 :** విద్యుత్ శాఖ నుంచి త్వరలో భారీ నోటిఫికేషన్ రాబోతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన ఖమ్మం కలెక్టరేట్‌లో విద్యుత్ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులనూ భర్తీ చేస్తామని ప్రకటించారు. విద్యుత్ శాఖలో ప్రమోషన్లు లేక అధికారులు ఇబ్బం దులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చా మని వివరించారు. ఎక్కడ కూడా విద్యుత్ స్తంభాలు,

వివరాలు 2లో

## హర్యానా ప్రజలకు నా సెల్యూట్: ప్రధాని మోదీ



**తొలి అక్షరం/ఢిల్లీ,అక్టోబర్ 8 :** జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో జమ్ము కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్- కాంగ్రెస్ పార్టీ కూటమి ఘన విజయం సాధించింది. మొత్తం 90 సీట్లకు కాంగ్రెస్ కూటమి 49 స్థానాల్లో గెలుపొందింది.బీజేపీ 29 స్థానాల్లో గెలిచి రెండో స్థానంలో నిలిచింది. హర్యానాలో బీజేపీ ఘన విజయం సాధించింది.

వివరాలు 2లో



## తెలంగాణలో కులగణన విధివిధానాలపై కసరత్తు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 8 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుల గణన చేయడానికి వేగంగా అడుగులు ముందుకు పడుతున్నాయి. కుల గణన పై షెడ్యూల్ ఖరారు చేయడానికి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో సెక్రటేరియట్ లోని వారి ఛాంబర్ లో కీలక సమావేశం జరిగింది.సమావేశంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తో పాటు ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి,బీసీ కమిషన్ సభ్యులు, సభ్యులు వివిధ శాఖల ఉన్నతాధికారులు

వివరాలు 2లో



## జమ్మూకాశ్మీర్‌లో కూటమి ప్రభంజనం

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 8:** జమ్మూకశ్మీర్లో అధికార పీఠం నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీ)- కాంగ్రెస్ కూటమికి సొంతమైంది. తాజాగా వెలువడిన ఫలితాల్లో ఎన్సీ కూటమి మ్యాజిక్ ఫిగర్ దాటేసింది.మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని ఆ పార్టీ ప్రస్తుతం 41 స్థానాల్లో విజయం సాధించింది. మరోచోట ఆధిక్యంలో కొనసాగుతుంది. భాగస్వామ్య పక్షమైన కాంగ్రెస్ ఆరు సీట్లు దక్కించుకుంది. ఆ కూటమిలో మరో భాగస్వామి పార్టీ సీపీఐ(ఎం) సైతం ఒక స్థానాన్ని సొంతం చేసుకుంది. దాంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ 48 సీట్లు ఎన్సీ కూటమికి దక్కినట్లయింది.మరోవైపు బీజేపీ 27 స్థానాల్లో గెలుపొందగా.. రెండు స్థానాల్లో ఆధిక్యాన్ని కనబరుస్తోంది. 90 స్థానాలున్న అసెంబ్లీలో 2014లో జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో 87 సీట్లలో బీజేపీ 25 స్థానాలు సాధించింది. పీడీపీతో పొత్తు పెట్టుకొని ప్రభుత్వాన్ని ఏర్పరిచింది. నియోజకవర్గాల పునర్విభజనతో ఇప్పుడు జమ్మూకశ్మీర్లో సీట్లు 90కి పెరిగాయి. అయితే గవర్నర్ కోటాలో ఐదు నామినేటడ్ సీట్లు ఉన్నాయి. దీంతో మ్యాజిక్ ఫిగర్ 48గా ఉంది. 2019లో ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలు(జమ్మూకశ్మీర్, లద్దాఖ్)గా కేంద్రం విభజించింది. ఈ నేపథ్యంలో జరిగిన తొలి ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి విజయ ఢంకా మ్రోగించింది. అక్కడి మరో ప్రాంతీయ పార్టీ పీడీపీ మూడు స్థానాలు దక్కించుకుంది.ఇండియా బ్లాక్ లో భాగమైన ఆప్.. ఇక్కడ తొలిసారి పోటీ పడి, ఖాతా తెరిచింది. స్వతంత్రులు ఏడు స్థానాలు దక్కించుకున్నారు.

వివరాలు 2లో


## కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రజలు నమ్మలేదు

- హర్యానాలో అందుకే తిరస్కరించారు
- ఎక్స్ వేదికగా కెటిఆర్, హరీష్ స్పందన



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 8 :** కాంగ్రెస్ అమలుకాని వాగ్దానాలను ప్రజలు గమనిం చారని అందుకే హర్యానాలో ఓడించారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావు అన్నారు. హరియా ణా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఎన్నికల ఫలితాల తర్వాత కొన్ని అంశాలు స్పష్టంగా తెలిశాయన్నారు. 2029 లో భాజపా, కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్‌కు దూరంగా ఉంటాయని.. తదుపరి కేంద్ర ప్రభుత్వ ఏర్పా టులో ప్రాంతీయ పార్టీలే కీలకమవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. దశాబ్దం, అంతకంటే ఎక్కువ కాలమే ఈ పరిస్థితి కొనసాగొచ్చు అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. గ్యారంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. కాంగ్రెస్ గ్యారంటీలు అబద్ధమని హరియాణా ప్రజలు విశ్వసించారని కేటీఆర్ పేర్కొన్నారు. హర్యానా ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీని హర్యానా ప్రజలు విశ్వసించలేదని ఫలితాలు తేల్చి చెబుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్టాల్లో్ కాంగ్రెస్ చేసిన మోసాన్ని హర్యానా ప్రజలు నిశితంగా గమనించారు. ఆ ప్రభావం ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనబడిందని హరీశ్‌రావు తెలిపారు. ఈ ఫలితాలు చూసిన తర్వాత అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ప్రతీకార రాజకీయాలు, దృష్టి మళ్లింపు రాజకీయాలు మానుకొని, ఆరు గ్యారెంటీలను, 420 హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని హరీ శ్ డిమాండ్ చేశారు. కశ్మీర్‌లో బీజేపీని విశ్వసించలేదు.. హర్యానాలో కాంగ్రెస్‌ను విశ్వసిం చలేదు. రెండు జాతీయ పార్టీల పట్ల ప్రజల్లో విముఖత ఉన్నదనేది సుస్పష్టం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## మహిళల పోరాటం వృథా కాదని ప్రజలు నిరూపించారు : వినేశ్ ఫొగాట్



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 8 :** హర్యానాలోని జులానా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తన గెలుపుపై మాజీ రెజ్లర్, కాంగ్రెస్ నేత వినేశ్ ఫొగాట్ స్పందించారు. ఇక్కడి నుంచి సమీప బీజేపీ అభ్యర్థిపై ఆమె 6 వేల పైచిలుకు మెజార్టీతో గెలిచారు. తన గెలుపు అనంతరం ఆమె మాట్లాడుతూ ఇది ఎల్లప్పుడూ దేశంలో పోరాట మార్గాన్ని ఎంచుకునే ప్రతి అమ్మాయి గెలుపు అన్నారు. మహిళల పోరాటం వృథా కాదని ప్రజలు నిరూపించారని వ్యాఖ్యానించారు. ఈ దేశం తనకు ఇచ్చిన ప్రేమను ఎప్పటికీ నిలబెట్టుకుంటానన్నారు.



## 14 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'పల్లె పండుగ': డిప్యూటీ సీఎం పవన్


**తొలి అక్షరం/అమరావతి,అక్టోబర్ 8:** ఈనెల 14 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'పల్లె పండుగ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ తెలిపారు. గ్రామ సభల్లో ఆమోదించిన పనులను పల్లె పండుగ ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4500 కోట్ల నిధులను కేంద్రం రాష్ట్రానికి మంజూరు చేసిందని, గ్రామా ల్లో అభివృద్ధి పనులు శరవేగంగా మొదలుపెట్టాలని సూచించారు. 3000 కి.మీ. మేర సీసీ రోడ్లు, 500 కి.మీ. మేర తారు రోడ్లు వేయాలన్నారు.



## 10 పదివేల మంది మహిళలతో ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ వేడుకలు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 8 :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ట్యాంక్ బండ్ పై 10 వేల మంది మహిళలతో బతుకమ్మ వేడుక లు నిర్వహించనున్నట్లు సి.ఎస్.శాంతి కుమారి ప్రకటించారు. 10వ తేదీన నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె అధికారులుతో మాట్లాడుతూ 10వ తారీఖు సాయం త్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల స్మారక కేంద్రం నుంచి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్ బండ్ పైకి చేరుకుం టారు. బతుకమ్మలతో పాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని.. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని బుద్ధ విగ్రహం, సంజీవయ్య పార్క్ నుండి ప్రత్యేకంగా ఫైర్ వర్క్స్, లేజర్ షోల ప్రదర్శన ఉంటుందని ఆమె చెప్పుకొచ్చారు.

## రాష్ట్రవ్యాప్త నిరసనకు ఎంఆర్పీఎస్ పిలుపు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 8 :** రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండానే 11 వేల టీచర్ పోస్టుల భర్తీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్నదని విమర్శించారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో మాట్లాడిన ఆయనప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ బుధవారం రోజున, అన్ని జిల్లా కేంద్రాల్లోని అంబేద్కర్ విగ్రహా నుంచి కలెక్టరేట్ల వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టాలని పిలుపునిచ్చారు. కలెక్టర్లకు వినతిపత్రం ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ లో ట్యాంక్ బండ్ నుంచి బషీర్ బాగ్ వరకు ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. తేనె పూసినట్లుగా తియ్యటి మాటలు చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆచరణలో మాత్రం మాదిగలకు నమ్మద్రోహం చేస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని సుప్రీంకోర్టు తీర్పు చెబితే ఈ తీర్పు వచ్చిన అరగంటలోనే రేవంత్ రెడ్డి స్పందిస్తూ ఈ దేశంలోనే అందరికంటే ముందే తెలంగాణలో వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారని కానీ మాలల ఒత్తిడితో నమ్మకద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు.

# త్వరలో విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ వైర్లు వేలాడి ఉండకూడదన్నారు. అధికారులు సీరియస్‌గా తీసుకుని మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ఎంత చర్యలు తీసుకున్నా క్షేత్రస్థాయిలో లైన్ మెన్ల ప్రవర్తన సరిగా లేకపోతే చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంధన శాఖలో పనిచేసే ఉద్యోగుల పిల్లల చదువుల విషయంలో కొత్త స్కీమ్ తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. కరెంట్ ట్రిప్ కాకుండా అవసరం మేరకు ట్రాన్స్ ఫార్మర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉన్నదని, దానిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి దసరా రోజున భూమిపూజ చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు తయారు చేయించినట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన, క్రీడలు, సినిమా థియేటర్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం సహా పలు వసతులతో భవనాల నిర్మాణం జరగబోతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాప్రమాణాలు ఉంటాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యా బోధన ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీల పిల్లలందరూ చదువుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్ బిల్లులు రూ.114కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇకపై పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను ఏ నెలకు ఆనెలే అందజేస్తామని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పూర్తిస్థాయిలో విడుదల చేశామని, ఇకపై అందరికీ ప్రతి నెలా జీతాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు అన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. దసరా కంటే ముందే అన్ని రకాల పెండింగ్ బిల్లులు విడుదల చేయబోతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. మరోవైపు దసరా సందర్భంగా రైతులకు ఆయన శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అడిగిన రైతుకల్లా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ పోల్స్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు భట్టి వెల్లడించారు. కావాల్సిన రైతులు 1912కు ఫోన్ చేసి సమస్యపై ఫిర్యాదు చేయాలని కోరారు. బీఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ది కోసం మూసీ ప్రక్షాళనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లాంటి వాళ్లు పదేళ్లపాటు అబద్దాలు చెప్పిచెప్పి తమ లాగే అందరూ ఉంటారని అనుకుంటున్నారు. మూసీపై క్యాబినెట్‌లో చర్చించే నిర్ణయం తీసుకున్నారా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, చర్చ లేకుండా ఇంత పెద్ద నిర్ణయం ఎలా తీసుకుంటామని భట్టి మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఒక్కరే నిర్ణయాలు తీసుకున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అలాగే ఉంటుందని జగదీశ్ రెడ్డి అపోహపడుతున్నారని భట్టి విమర్శించారు. తమది ప్రజా ప్రభుత్వమని, ప్రజాస్వామ్య ప్రభుత్వమని డిప్యూటీ సీఎం చెప్పారు. మూసీని శుద్ధి చేసి హైదరాబాద్ నడిబొడ్డున స్వచ్ఛమైన నీరు ప్రవహించేలా సుందరీకరణ చేయబోతున్నట్లు ఆయన చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో మూసీ సుందరీకరణ చేస్తామని చెప్పి చేయలేదని, ఆ పార్టీ నేతలకు కమిట్మెంట్ లేదని భట్టి ఆరోపించారు. మూసీని సుందరీకరించి కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మూసీ నిర్వాసితులకు ఎట్టిపరిస్థితుల్లో అన్యాయం జరగనీయబోమని ఉప ముఖ్యమంత్రి భట్టి స్పష్టం చేశారు. వారికి నివాసాలు ప్రభుత్వం నిర్దేశించిన చోట ఏర్పాటు చేస్తే జగదీశ్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పెద్దల్లా తాము ఎవరినీ కలవనీయకుండా గడీలలో లేమని ఎద్దేవా చేశారు. సలహాలు ఇవ్వాలంటే తమ ఎదుటకు వచ్చి ఇవ్వొచ్చని చెప్పారు. పచ్చ కామెర్లు ఉన్న వాళ్లకు లోకమంతా పచ్చగా కనపడుతుందని, బీఆర్ఎస్ నేతలు మాటలూ అలాగే ఉన్నాయంటూ భట్టి ధ్వజమెత్తారు. మూసీ ప్రక్షాళనకు రూ.1.50లక్షల కోట్లు ఖర్చంటూ ప్రచారం చేస్తున్నారని, అసలు అంత ఖర్చు చేస్తు?న్నట్లు ఇంకా నిర్ణయించలేదని ఆయన చెప్పారు. పనులకు సంబంధించి ఇంకా డీపీఆరే సిద్ధం కాలేదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని హితబోధ చేశారు. మరోవైపు ఇటీవల వచ్చిన భారీ వరదలకు నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు భట్టి తెలిపారు. వరదల సమయంలో రేయింబవళ్లు కష్టపడి సేవలందించిన విద్యుత్ శాఖ సిబ్బందిని డిప్యూటీ సీఎం భట్టి అభినందించారు.

## వరంగల్ తహశీల్దార్‌పై దాడి

**- ఎనుమాముల పోలీస్ స్టేషన్‌లో తహశీల్దార్ పిర్యాదు**

**తొలి అక్షరం/వరంగల్,అక్టోబర్ 8 :** వరంగల్ మహ నగర పాలక సంస్థ పరిధి 14 వ డివిజన్ ఎస్ఆర్ నగర్ లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని బతుకమ్మ పండుగ కోసం ఏర్పాట్లు చేసే నిమిత్తం తమ సిబ్బందితో మంగళవారం వెళ్ళగా ఎస్ఆర్ నగర్ కు చెందిన ఒక బీఅర్ఎస్ లీడర్ అక్కడ ఉన్న ప్రజలను ఉసిగొల్పి హైడ్రా పేరుతో తహశీల్దార్ ఇండ్లు కూల్చాడానికి వస్తున్నారని ప్రజలకు అసత్య ప్రకటన ప్రచారం చేసి తమ పైన దాడి చేశారని స్థానిక తహశీల్దార్ ఇక్బాల్ తెలిపారు.వరంగల్ మండల కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విధి నిర్వహణ కోసం వెళ్లిన వరంగల్ ఎమ్మార్వో ను ఎస్ఆర్ నగర్ కాలనీవాసులు అడ్డుకున్నారని తెలిపారు.ఎమ్మెల్యే ఆదేశాల తో ఎస్సార్ నగర్ బతుకమ్మ ఆటస్థలం పరిశీలించడానికి సిబ్బం దితో వెళ్లినమని అన్నారు. ఒక టీఅర్ ఎస్ లీడర్ ప్రభుత్వ స్థలాని కి ఇంటి నంబర్ తీసుకొని రిజిస్ట్రేషన్లు చేపిస్తున్నాడని తమకు తెలిసిందని చెప్పారు.తమ పై దాడికి పాల్పడ్డ వారిపై ఎనుమాముల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మని వరంగల్ ఎమ్మార్వో తెలిపారు. తమ పైన జరిగిన దాడి గురించి కలెక్టర్ కు తెలిపినామని అన్నారు.

## హర్యానా ప్రజలకు నా సెల్యూట్: ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

హర్యానా, జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. బీజేపీ మూడో గెలుపు అందించిన సందర్భంగా హర్యానా ప్రజలకు సెల్యూట్ చేస్తున్నానని అన్నారు.భారతీయ జనతా పార్టీకి మరోసారి స్పష్టమైన మెజారిటీని అందించినందుకు హర్యానా ప్రజలకు సెల్యూట్ చేస్తున్నా. ఇది అభివృద్ధి, సుపరిపాలన రాజకీయాల విజయం.హర్యానా ప్రజల ఆశయాలను నెరవేర్చుతాం. జమ్ము-కశ్మీర్‌లో బీజేపీ పనితీరుపై గర్వంగా ఉంది. నేషనల్ కాన్ఫరెన్స్‌కు అభినందనలు.ఆ పార్టీ ప్రదర్శన మెచ్చుకోదగినది అని అన్నారు.జమ్ము కశ్మీర్ ప్రజలు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని అత్యధిక ఓట్లతో ఆశీర్వదించారు. బీజేపీ ఇప్పటివరకు కాశ్మీర్ చరిత్రలో అత్యధిక సీట్లను అందించారు. ఇందుకు నేను హృదయపూర్వకంగా జమ్ము కశ్మీర్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఈ ఎన్నికల కోసం అవిశ్రాంతంగా పని చేసిన బీజేపీ కార్యకర్తలందరినీ అభినందిస్తున్నా. జమ్ము, కాశ్మీర్‌లో శాంతియుత ఎన్నికలు జరుగుతాయని ప్రధాని మోదీ గతంలోనే వాగ్దానం చేశారు.ఈ క్రమంలోనే తొలిసారి పారదర్శకంగా ఎన్నికలు జరిగాయి. ఈ చరిత్రాత్మక ఎన్నికలను విజయవం తంగా నిర్వహించడంపై కేంద్ర ఎన్నికల సంఘం, జమ్ము కశ్మీర్ పాలనాయంత్రాంగం, భద్రత బలగాలు,పౌరులకు అభినందనలు. కాంగ్రెస్ హయాంలో జమ్ము కశ్మీర్‌లో ఉగ్రపాలనే సాగేది. అయితే బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య పండుగను ఘనంగా చేసుకున్నాం.బీజేపీ హర్యానాలో భారీ విజయం సాధించింది. ప్రధాని మోదీ ప్రభుత్వంపై రైతులు,పేదలు, వెనుకబడిన వర్గాలు, సైనికులు, యువత నమ్మకానికి నిదర్శనం అని పేర్కొన్నారు.

## తెలంగాణలో కులగణన విధివిధానాలపై కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)



పాల్గొన్నారు.ప్రభుత్వం బీసీల్లో రిజర్వేషన్స్ ఖరారు చేయడానికి బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఇప్పటికే కుల గణన కోసం అసెంబ్లీలో,క్యాబినెట్ లో కూడా తీర్మానం చేసింది. అయితే కుల గణన ఎలా చేయాలి అనే దానిపై అధికారులతో చర్చించారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో, చేసిన కుల గణన పై అధ్యయనం చేశారు. కర్ణాటక, బీహార్, ఆంధ్రప్రదేశ్ లో చేసిన కుల గణన పై సమావేశంలో చర్చించారు. కర్ణాటక లో బీసీ కమిషన్ చేసిన సర్వే ,బీహార్ లో జీఏడి ద్వారా చేసిన సర్వే , ఆంధ్రప్రదేశ్ లో పంచాయతీ రాజ్ ద్వారా సర్వే చేసిన అంశాల పై చర్చించారు. అక్కడ డోర్ టూ డోర్ పూర్తి స్థాయి సర్వే నిర్వహించారు. ఇందులో మూడు రాష్ట్రాల్లో చేసిన బెస్ట్ పాలసీ నీ తీసుకొని ఇక్కడ అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. మరోవైపు ఎస్సి వర్గీకరణ కు సుప్రింకోర్టు సానుకూలంగా తీర్పు ఇవ్వడం ప్రభుత్వం వర్గీకరణ మీద సబ్ కమిటీ సమావేశాలు కొనసాగుతుండటంతో కుల గణన సర్వే నివేదిక ఎస్సి వర్గీకరణ కు కూడా అవసరం ఉంటుంది కాబట్టి పూర్తి స్థాయి కులాల గణన చేసి వారికి అవసరమైన డేటా తీసుకునేలా చేసే అంశం పై చర్చించారు. రిపోర్ట్ పారదర్శకంగా ఉండడానికి ఇరు శాఖలకు సంబంధం లేకుండా కుల గణన జీఏడీ లేదా పంచాయతీ రాజ్ , రెవెన్యూ లో దేని ద్వారా చెపించాలనే దానిపై రెండు రోజుల్లో సీనియర్ మంత్రులతో ప్రభుత్వం కీలక సమావేశం ఏర్పాటు చేయనుందని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కుల గణన కు సీనియర్ ఐఏఎస్ అధికారి నేతృత్వంలో మానిటరింగ్ చేసేలా చూడాలని సూచించారు. కుల గణన ప్రారంభమై నెల రోజుల్లో పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

## ఎల్బీ స్టేడియంలో మెగా డిఎస్సీ వేడుక

**● సిఎం చేతుల మీదుగా నేడు పట్టాల పంపిణీ**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 8:** ఎల్బీ స్టేడియంలో బుధవారం డీఎస్సీ కొలువుల పండగ జరగునుంది. డిఎస్సీ అర్థ పొందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి నియాక పత్రాలు అందచేయనున్నారు. ఎంపికైన అభ్యర్థులకి డీఎస్సీ ఉత్తర్వులు ఇవ్వనున్నారు. ఈ కారణంగా.. ఎల్బీ స్టేడియం వైపుగా వచ్చే వారికి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఏఆర్ పెట్రోల్ బంక్ జంక్షన్ నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వచ్చే ట్రాఫిక్‌ని ఏఆర్ వద్ద డైవర్ట్ చేసి నాంపల్లి రైల్వే స్టేషన్ వైపు మళ్ళించనున్నారు. బషీర్‌బాగ్ నుంచి ఏఆర్ జంక్షన్ వైపు వచ్చే ట్రాఫిక్‌ని పెట్రోల్ బంక్, బీజేఆర్ విగ్రహం వద్ద , అబిడ్స్, నాంపల్లి స్టేషన్ రోడ్డు వైపు డైవర్ట్ చేయనున్నారు. రవీంద్ర భారతి నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను ఏఆర్ వద్ద మళ్లించనున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ వెల్లడించింది. ఎల్బీ స్టేడియం వైపు వెళ్లే నగరవాసులు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 12న దసరా పండుగ కావడంతో హైదరాబాద్ నుంచి సద్దుల బతుకమ్మ, దసరా పండుగలకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా టీజీఎస్‌ఆర్టీసీ కూడా అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 6304 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఎల్బీనగర్ ఆరాంఘర్, కూకట్ పల్లి, గచ్చిబౌలి, బోయిన్ పల్లి, జగద్గిరిగుట్ట, సుచిత్ర, ఐఎస్ సదన్, బోరబండ, శంషాబాద్‌లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని టీజీఎస్‌ఆర్టీసీ నిర్ణయించింది.

## అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**● పాలేరులో ఉచిత చేపపిల్లల పంపిణీ చేసిన పొంగులేటి**



**తొలి అక్షరం/ఖమ్మం,అక్టోబర్ 8 :** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు ప్రాజెక్టులో ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. త్వరలోనే ప్రభుత్వం పేదప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదోడి ముఖంలో చిరునవ్వు చూడటమే లక్ష్యమన్నారు.వరదల్లో కనివీని ఎరుగని రీతిలో ఇక్కడి ప్రజలు నష్టపోయారు. మత్స్యకారులకు తీవ్ర నష్టం మిగిల్చింది. ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుంది. చేపల పంపిణీ కార్యక్రమాన్ని పండుగలా చేస్తుంది. ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో చేపపిల్లల పంపిణీ చేస్తుంది. మృత్స్యకారులను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమాన్ని పట్టించుకోలేదు. రాజకీయ, ఆర్థికంగా ఈ సామాజికవర్గం అభివృద్ధి కావాలని సీఎం రేవంత్ ?ఆలోచనలు చేస్తున్నారు. రాష్ట్రంలో అన్ని కులవృత్తులను ప్రోత్సహిస్తున్నం. మీ ఎమ్మెల్యేగా మీకు అండగా ఉంటా.. అందరికి అందుబాటులో ఉండి సేవ చేస్తా' అని పొంగులేటి అన్నారు.

## జమ్మూకాశ్మీర్‌లో కూటమి ప్రభంజనం

(మొదటి పేజీ తరువాయి)

ఈ విజయంతో సంతోషంలో ఉన్న నేషనల్ కాన్ఫరెన్స్ అగ్రనేత ఫరూక్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. తన కుమారుడు ఒమర్ అబ్దుల్లానే ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడుతారని తెలిపారు. 'పదేండ్ల తర్వాత ప్రజలు తమ తీర్పును తెలియజేశారు. 2019 ఆగస్టు 5 నాటి నిర్ణయాన్ని (ఆర్టికల్ 370 రద్దు చేయడాన్ని ప్రస్తావిస్తూ) తాము అంగీకరించడం లేదని స్పష్టంగా చెప్పారు. ఒమర్ అబ్దుల్లానే తదుపరి ముఖ్యమంత్రిగా ఉంటారు. జమ్మూకశ్మీర్కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు మా కూటమి నిరంతరం పోరాడుతుంది" అని ఫరూక్ అబ్దుల్లా వెల్లడించారు.

## పరకాల డిపో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా సోదా రామకృష్ణ

**తొలి అక్షరం/పరకాల, అక్టోబర్ 8:** పరకాల డిపోకు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా సోదా రామకృష్ణను నియమించినట్లు రీజనల్ సెక్రటరీ నాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సామాజికవేత్త, విద్యావేత్త రాజకీయ నేత సోదా రామకృష్ణ నియమించడం పట్ల వివిధ కార్మిక సంఘాల నాయకులు, టీజీఎస్ ఆర్టీసీ పరకాల ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ కార్య దర్శి ప్రసాద్, లౌడియ గోవర్ధన్ వర్షం వ్యక్తం చేశారు. ఎన్నో కార్మిక సంఘాలకు తెలంగాణలోను, జాతీయస్థాయిలోనూ గౌరవ అధ్యక్షులుగా ఉన్నారు. ఆయన సేవలను గుర్తించి రీజనల్ కార్యదర్శి నియమించారు. ఈ మేరకు సోదరామకృష్ణను స్వగృహంలో కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్వైజర్ సూరయ్య, ఏ డి సి మాణిక్యం, ఏసుదాసు, మోహన్ అభినందించారు.

## అట్టహాసంగా జాతీయ చలన చిత్ర అవార్డులు

**● రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న చిత్ర ప్రముఖులు**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 8 :** భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. 70వ నేషనల్ సినీ అవార్డ్స్ ప్రదానోత్సవం.. న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగుతోంది. రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్.. విజేతలకు అవార్డులని అందించారు. ఈ వేడుకకు దాదాపు అన్ని సినీ ఇండస్ట్రీకి చెందిన నటీనటులు, ప్రముఖులు హాజరయ్యారు. తెలుగు నుంచి 'కార్తికేయ 2'కి ఉత్తమ ప్రాంతీయ చిత్ర కేటగిరీలో పురస్కారం దక్కింది. దర్శకుడు చందు మొండేటి దీన్ని అందుకున్నారు. 'తిరు' చిత్రానికి ఉత్తమ నటిగా నిత్యా మీనన్, 'కాంతార' మూవీకి గానూ ఉత్తమ నటుడిగా రిషభ్ శెట్టి అవార్డులు అందుకున్నారు. బాలీవుడ్ దిగ్గజ నటుడు మిథున్ చక్రవర్తికి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డ్ ప్రదానం చేశారు. టాలీవుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కి అవార్డ్ ఇవ్వాలి. కానీ లైంగిక ఆరోపణల కేసు కారణంగా దీన్ని రద్దు చేశారు. 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకలు అట్టహాసంగా సాగింది. ఇందులోభాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో చలన చిత్ర పరిశ్రమలో ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు ప్రధానం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగులో స్టార్ హీరో నిఖిల్ హీరోగా నటించిన కార్తికేయ 2 చిత్రానికి బెస్ట్ తెలుగు ఫిల్మ్ విభాగంలో జాతీయ అవార్డు దక్కింది. కాగా ఈ చిత్రానికి టాలీవుడ్ ప్రముఖ డైరెక్టర్ చందు మొండేటి దర్శకత్వం వహించగా అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటించింది. మిస్టరీ, యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కించిన ఈ చిత్రం ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది. ఇక కన్నడలో రిషబ్ శెట్టి నటించిన కాంతార చిత్రానికి కూడా రెండు అవార్డులు లభించాయి. ఇందులో ఉత్తమ నటుడి విభాగంలో రిషబ్ శెట్టి, బెస్ట్ పాపులర్ సినిమా విభాగంలో కాంతార చిత్రానికి నేషనల్ అవార్డులు లభించాయి. ఈ చిత్రం పాన్ ఇండియా భాషలలో విడుదల చెయ్యగా పెద్ద హిట్ అయ్యింది. ఈ క్రమంలో దాదాపుగా రూ.450 కోట్లు(గ్రాస్) వసూళు సాధించింది. రిషబ్ శెట్టి మాట్లాడుతూ కాంతారా చిత్రానికి రెండు అవార్డులు రావడంతో ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే రీజినల్ చిత్రాలని అవార్డులతో ప్రోత్సహిస్తే ఎంతోమంది దర్శకనిర్మాతలు సినిమాలు చెయ్యడానికి ముందుకు వస్తారని అన్నారు.

## యూ ట్యూబర్‌పై కేసు..కెటిఆర్ ఆగ్రహం



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 8:** యూ ట్యూబర్, జర్నలిస్టు గౌతమ్ గౌడ్ కేసు నమోదు చేయడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. ఓ రైతు ఆవేదనను గౌడ్ యూట్యూబ్‌లో పెట్టారని, అంతమాత్రానికే కేసు పెడతారా అని, ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. అసలు ఈ వీడియోలో తప్పేముంది..? జర్నలిస్టు గౌతమ్ గౌడ్‌పై కేసు ఎందుకు నమోదు చేశారు..? అని తెలంగాణ డీజీపీని కేటీఆర్ ప్రశ్నించారు. నేను కూడా ముషంపల్లిలో రైతు మల్లయ్యను కలిశాను. అతనితో మాట్లాడాను. మరి నాపై కేసు పెడుతారా..? అని డీజీపీని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.నల్లగొండ జిల్లాలోని ముషంపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య అనే రైతు.. కాంగ్రెస్ పార్టీని అనవసరంగా గెలిపించామంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో సాగునీరు వచ్చింది. 24 గంటల నాణ్యమైన కరెంట్ అందింది. ఏడాదికి రెండుసార్లు రైతుబంధు జమ చేశారు. కానీ రేవంత్ పాలనలో రైతుబంధు రాక అప్పులపాలవుతున్నామని, మళ్లీ కేసీఆరే రావాలి.. నాతో పాటు మరో పది మందితో కేసీఆర్‌కు ఓట్లు వేయిస్తామని రైతు మల్లయ్య ఆవేదనతో మాట్లాడారు. రైతు మల్లయ్య మాట్లాడిన వీడియోను జర్నలిస్టు గౌతమ్ గౌడ్ యూట్యూబ్‌లో పోస్టు చేశారు.

## బాబురావు సతీమణి రామతార దశదిన కర్మకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ క్వింటా బియ్యం అందజేత



**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 8:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జునూరి బాబురావు సతీమణి రామతార అనారోగ్యంతో మృతి చెందగా గురువారం రోజు పదవ రోజు కావడం తో సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఛైర్మెన్ చిలువేరు సమ్మిగౌడ్ క్వింటా బియ్యం పంపించడం తో ఆ బియ్యం ను పిఏసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న ,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,కూటికంటి మధు,బొబ్బిలి మహేందర్ రెడ్డి,నాగేల్లి వెంకన్న,వేముల శ్రీనివాస్ లు అందజేశారు.

## బాబురావు సతీమణి రామతార దశదిన కర్మకు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ క్వింటా బియ్యం అందజేత



**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 8:** కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుజ్జునూరి బాబురావు సతీమణి రామతార అనారోగ్యంతో మృతి చెందగా గురువారం రోజు పదవ రోజు కావడం తో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ క్వింటా బియ్యం పంపించడం తో ఆ బియ్యం ను పిఏసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న ,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి,వేముల శ్రీనివాస్, కూటికంటి మధు, గాదుదుల లింగయ్య లు అందజేశారు.

## మార్కెట్ చైర్మన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు...



**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 8:** కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో మార్కెట్ చైర్మన్ గా నూతనముగా పదవీ బాధ్యతలు చేపట్టిన గంట సంజీవరెడ్డి పాలకమండలిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన వ్యాపారస్తులు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ,ఈ సందర్భంగా గంట సంజీవ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ లో రైతులకు గిట్టుబాటు ధరతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మేలుకరంగా అందరం కలిసికట్టుగా పనిచేయాలని వారు కోరారు మన మార్కెట్ కు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు అందరూ అన్ని వర్గాల వారు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## పేదల ప్రభుత్వం రైతుల పెన్నిధి పేదల ఆపన్న హస్తం కాంగ్రెస్ ప్రభుత్వం

**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్నకోర్పోల్ గ్రామపంచాయతీ పరిధిలో పలు పేద బలహీనవర్గాల కు చెందిన కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ను అందించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి చేతుల మీదుగా నెక్కొండ మండల కేంద్రంలోని చిన్న కొర్పుల్ గ్రామానికి చెందిన గంగపురి రవి, సన్నాఫ్ వెంకన్న 36 వేల రూపాయలు,అన్న బోయిన పవన్ కళ్యాణ్ సన్నాఫ్ సంపత్ పదిహేను వేల రూపాయలు , గూగులోతు శ్రీనివాస్ గ్రామ పరిధిలోని తదితర బడుగు బలహీన వర్గాల వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ను మండల కేంద్రంలో పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న కొర్పుల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్, నెక్కొండ మండల బీసీ సెల్ నాయకులు మాదాటి శ్రీనివాస్, అదేవిధంగా చిన్న కొర్పుల్ కాంగ్రెస్ నాయకులు ఆత్మకూరి ఎర్ర సారయ్య, ఆత్మకూరు సతీష్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ గంగపురి చంద్రమౌళి, గూగులోతు శ్రీనివాస్, చింతల వేణుగోపాల్ గౌడ్,లింగాల మల్లేష్,జంపాల వెంకన్న,కొయ్యడ ఐలయ్యగౌడ్, బత్తిని ఎల్లయ్య, కొయ్యడ రాజు, తొగరు రాజు తదితరులు పాల్గొన్నారు.



# హర్యానాలో బీజేపీ గెలుపు అభివృద్ధికే ప్రజల పట్టం.....

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి.....**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, అక్టోబర్ 8:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా ఈ రోజు తొర్రూరు లో స్థానిక అంగడి సెంటర్ వద్ద బీజేపీ మెగా మెంబర్ షిప్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. బీజేపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది అని తెలిపారు. ప్రపంచ అగ్ర ధేశాలకు ధీటుగా ఆర్థిక వ్యవస్థ ను పటిష్టం చేసి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు అని వికసిత భారత్ లక్ష్యం గా మోడీ గారు నిరంతరం కృషి చేస్తున్నారు, బీజేపీ చేపట్టిన సభ్యత్వ నమోదు కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనేక ఉచిత పథకాలను, అమలు చేయలేని హామీలను ప్రజలు నమ్మడం లేదని ఈరోజు ప్రకటించిన ఎన్నికల ఫలితాలు దీనికి నిదర్శనం అని, హర్యానా లో కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు పన్నినా,ఉచితానుచిత పథకాలు,ఎన్ని గ్యారెంటీలు ప్రకటించినా ప్రజలు బీజేపీ కి పట్టం కట్టి మరోసారి నరేంద్ర మోడీ గారి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు అని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గట్టు రాంబాబు,నూకల నవీన్, శీలం శ్రీనాథ్ , పప్పుశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ,కక్కెర్ల సురేష్, నరసింహ చారి, భాస్కరా చారి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం




**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 8:** వరంగల్ జిల్లా నుండి హైదరబాద్కొంపల్లిలో జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం లో వరంగల్ జిల్లా చైర్మన్ చంద్రగిరి సునీల్ కుమార్, వైస్ చైర్మన్ గంగుల అశోక్,నాగరాజులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర చైర్మన్ బద్దిబడగ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అవినీతి అక్రమాలను వెలికి తీసి న్యాయస్థానాల ద్వారా అరికట్టడం,ప్రతి నిరుపేద సామాన్యులకు న్యాయసలహాలు సేవలు అందివ్వడం,ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం అలాగే పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు దక్కేల కృషి చేయడం,విద్య వైద్యంలో ఉన్న లోపాలు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ ప్రమాణాలు మెరుగుపరచటకు కృషి చేయడం,మానవ హక్కుల ఉల్లంఘనను నిరోధించడం ప్రభుత్వ ప్రజా ఆస్తులు కాపాడడం ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా చూడడం ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి అసమర్థ అధికారులను ఆధారాలతో ని నిరూపించి సమాజంలో దోషులుగా చూపడం అవినీతి అక్రమాలపై రాజీలేని పోరాటం ప్రొసీజర్ తో పనిచేయాలని దిశా నిర్దేశం చేసారు. వరంగల్ జిల్లా చైర్మన్ సునీల్ కుమార్ చంద్రగిరి మాట్లాడుతూ,రాష్ట్ర అధ్యక్షులు చేసిన చర్చలు,ఇచ్చిన సలహాలు,సూచనలు పాటిస్తూ,సంస్థ కోసం,సంఘం కోసం,సమాజ హితం కోసం,నీతి నిజాయితి గా ఉంటూ,పేదలకు నిస్వార్థ సేవలు అందిస్తామని హామి ఇచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి,అధికారులకు వారధి ల ఉంటూ,అవినీతి అంతం, ఎన్ ఎచ్ ఆర్ సి పంతం అని ఆయన అన్నారు. కార్యక్రమం లో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బాలినేని లక్ష్మి,వరంగల్ జిల్లా కన్వీనర్ యశోద,జ్యోతి, ఇందిర, శ్రీధర్ వివిధ జిల్లాల చైర్మన్ లు,ఈసి మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్సాఫ్ "నగేష్"

**- జోనల్ డ్యూటీ మీట్‌లో వెహికల్ సేర్చిలో గోల్డ్ మెడల్‌ను అందజేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా**

**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 08:** వృత్తి నిబద్ధత,కృషి పట్టుదల ఇందుకు నిదర్శనం,మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఎదునూరి నగేష్.నెల్లికుదురు మండలం మదనతుర్తి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో పుట్టిన నగేష్ జోనల్ డ్యూటీ మీట్ లో వెహికీల్ సేర్చిలో గోల్డ్ మెడల్ వరంగల్ జోనల్ మీట్ లో సీపీ అంబర్ కిషోర్ ఝ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. నెల్లికుదురు మండలం మొదనతూర్తి గ్రామానికి చెందిన ఎదునూరి నర్సయ్య,లక్ష్మి దంపతులు కుమారుడు నగేష్ కష్ట పడి చదువుకొని తండ్రి మరణించిన పట్టుచదువుకొని,పోలీసు కావాలనే తపనతో ఆత్మ స్థైర్యం కోల్పోకుండా సుధీర్ఘ గా కాలంగా ఎస్పి గన్ మెన్ గా పని చేసి ఉత్తమ జిల్లా అవార్డు అందుకున్నారు. నగేష్ గోల్డ్ మెడల్ సాధించడం పట్లజిల్లా పోలీసులు మండల ప్రజలు గ్రామస్తులు ఈ సందర్భంగా మండల ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు.



# పనికర గ్రామపంచాయతీలో షార్ట్ సర్క్యూట్ రికార్డుల ధ్వంసం



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికరగ్రామపంచాయతీలో షార్ట్ సర్క్యూట్ వల్ల గ్రామపంచాయతీ రికార్డులు ధ్వంసం కావడం జరిగింది, స్థానికులు మంటలను ఆర్పి అదుపులోకి తెచ్చారు. గ్రామపంచాయతీ కార్యదర్శి లాంగ్ లీవ్ లో ఉండడంతో అమీన్ పేట గ్రామపంచాయతీ కార్యదర్శికి ఈ గ్రామ ఇన్చార్జిగా ఇచ్చారు. గ్రామపంచాయతీలో జరిగిన షార్ట్ సర్క్యూట్ కి ఎంత నష్టం జరిగింది అధికారులు తేల్చాల్సి ఉంది. అందులో15 ప్లాస్టిక్ కుర్చీలు రెండు చాపల వలలవల్లనే ఇంకా ఎక్కువగా మంటలు వ్యాపించాయి అని గ్రామస్తులు చెబుతున్నారు. రికార్డు మొత్తం కాలి గ్రామపంచాయతీలో మంటలు వ్యాపించడంతో పక్కనే పెద్దమ్మ గడ్డ దగ్గర ఉన్న దుర్గామాత దీక్ష తీసుకున్న స్వాములు హుటాహుటిన వెళ్లి మంటలను ఆర్పి అదుపులోకి తెచ్చారు. దీంతో అధికారులు గ్రామస్తులు దుర్గామాత స్వాములను అభినందించారు.

## నెక్కొండలో శ్రీ మహాలక్ష్మి దేవిగా దర్శనం శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు అందుకున్న అమ్మవారు



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో త్రిపుర రూపిణీగా పూజలందుకుంటున్న దుర్గ అమ్మవారు నెక్కొండ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం లో మంగళవారం శ్రీ మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. నవరాత్రి ఉత్సవాలలో ఆరవ రోజున షష్టి పర్వదినాన సకల సౌభాగ్యాలను ప్రసాదించే మహాలక్ష్మి అమ్మవారిగా భక్తులు కొలిచినట్లు ఆలయ అర్చకులు బీవీఎన్ శాస్త్రి తెలిపారు. నవరాత్రి ఉత్సవాలలో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దర్శనం శుభకరమని వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ శాస్త్రి ఈ సందర్భంగా తెలిపారు. వ్యాపార,వాణిజ్య వ్యవహారాలలో పురోగతికి, ఆర్థిక పురోభివృద్ధికి, భౌతిక వాంఛలతో నిరీక్షిస్తున్న వారు శరన్నవరాత్రి ఉత్సవాలలో శ్రీ మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిస్తున్న మహాలక్ష్మి అమ్మవారి పూజలో పాల్గొని శుభ ఫలితాలు పొందుతున్నారన్నారు. ద్వారా శుభ ఫలితాలు పొందవచ్చు. గోత్రనామాదులతో మహిళా భక్తులు మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో సాగిన నిత్య పూజలో బీఆర్ఎస్ నాయకులు, న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కొత్తకొండ గణేష్, భవాని మాలధారులు దుగ్యాల నిఖిల్ అయిల ఆదిత్య, గుండం ప్రశాంత్, విగ్రహ దాతలు మార్త రాజు రజిత, కొమ్మారెడ్డి రుక్మిణి రవీందర్ రెడ్డి,,ఐల సరస్వతి విజయ్, శ్రీ రామలింగేశ్వర సేవా సమితి సభ్యులు కళ్యాణి, అనిత,కిషన్,ధనిష్టలు పాల్గొన్నారు.

## జాతీయ కబడ్డీ క్రీడల్లో బంగారు పతకం సాధించి, అంతర్జాతీయ క్రీడలకు ఎంపికైన ఆటో డ్రైవర్ కుమారుడు



**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 8:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామానికి చెందిన షేక్ జానీ (ఆటో) డ్రైవర్ కుమారుడు షేక్ షాహిద్ ఇటీవల న్యూఢిల్లీలోని రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించిన ఓపెన్ నేషనల్ కబడ్డీ క్రీడల్లో బంగారు పథకం సాధించడంతోపాటు అంతర్జాతీయ క్రీడలకు ఎంపిక అయినట్లు తన కోచ్ గంధసిరి యాకాంబరం తెలిపారు . వచ్చేనెల లో జరగబోయే ఏషియన్ కబడ్డీ క్రీడల్లో భారత్ దేశపు జట్టు తరపున ప్రాతినిధ్యం వహించబోతున్నాడు ఈ సందర్భంగా షాహిద్ మాట్లాడుతూ బంగారు పతకం సాధించడం చాలా సంతోషకరంగా ఉంది అని వెల్లడిస్తు రాష్ట్ర ప్రభుత్వం తనకి ప్రభుత్వ ఉద్యోగం కేటాయిస్తే తన కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు ఉండవునీ, తద్వారా క్రీడల్లో మరింత పటిష్టంగా రాణిస్తు భారతదేశానికి గొప్ప పేరు తీసుకుని వస్తానని పేర్కొన్నాడు.

# అష్ట ఐశ్వర్యాలు సిద్ధించాలి అని మహాలక్ష్మి అమ్మవారి దర్శనం



**తొలి అక్షరం/మరిపెడ, అక్టోబర్ 08:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో నాలుగు కాళ్ళ మండపం లో దుర్గమ్మ వారు శ్రీ మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా సముద్రాల లక్ష్మీనరసింహ చార్యులు మాట్లాడుతూ అమ్మవారికి రూ.50 నుంచి మొదలుకొని రూ 500 నూతన కరెన్సీ నోట్లతో వివిధ రూపాల్లో మలిచి మండపంలో అలంకరించారు. 21 మందితో భవాని దీక్షని ( మాల) స్వీకరించి అత్యంత నిష్టగా అమ్మవారి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అమ్మవారిని ఆరాధించేందుకు శరన్నవరాత్రులు విశేషమైనవి. ఈ నవరాత్రుల్లో అమ్మవారిని 9 అలంకారాల్లో పూజించారు. ఈ సందర్భంగా తొమ్మిది రకాల నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు. ఆ క్రమంలో ఆరో రోజు అంటే.. ఆశ్వయుజ మాస శుక్ల పక్ష షష్టి రోజు.. దుర్గమ్మ వారు.. శ్రీమహాలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఆరో రోజు.. ఈ అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మ వారు అమ్మవారిని ఆరాధించేందుకు శరన్నవరాత్రులు విశేషమైనవి. ఈ నవరాత్రుల్లో అమ్మవారిని 9 అలంకారాల్లో పూజిస్తారు. ఈ సందర్భంగా తొమ్మిది రకాల నైవేద్యాలను అమ్మవారికి సమర్పిస్తారు. ఆ క్రమంలో ఆరో రోజు అంటే.. ఆశ్వయుజ మాస శుక్ల పక్ష షష్టి రోజు.. దుర్గమ్మ వారు.. శ్రీమ హాలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ రోజు అమ్మవారికి గులాబీ రంగు వస్త్రంతో అలంకరిస్తారు. బెల్లముతో చేసిన క్షీరాన్నాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ రోజు అమ్మ వారిని లక్ష్మీ అష్టోత్తర శతనామావళి, లక్ష్మీ అష్టకంతో భక్తులు పూజిస్తే.. విశేష ఫలితాలుంటాయని శాస్త్ర పండితులు చెప్తున్నారు. ఇప్పటికే గత ఐదు రోజులు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చిన సంగతి తెలిసిందే. ఈ రోజు ఓం శ్రీ మహాలక్ష్మీ దేవియే నమ: అని మంత్రం చదివినా చాలు అమ్మవారు అనుగ్రహిస్తారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో పువ్వాడ హరి ప్రసాద్ దంపతులు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పిఆర్టీయూ రాష్ట్ర శాఖలో మరిపెడ ఉపాధ్యాయులకు చోటూ



**తొలి అక్షరం/మరిపెడ, అక్టోబర్ 8:** అంతాయిపల్లి,శామీర్పేట లోని యస్.యన్.ఆర్ పుష్ప కన్వెన్షన్ లో జరిగిన 35 వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో మరిపెడ మండలం నుండి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా కుడితి ఉపేందర్ రెడ్డి, దోమల లింగయ్య ,బాయగాని రాంమోహన్,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అబ్బూరి సునీల్ కుమార్,రాయిపెల్లి యాకయ్య రాష్ట్ర కార్యదర్శిగా బి.దత్తప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పిఆర్టీయూ రాష్ట్ర సంఘ అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు రాష్ట్ర శాఖలో మాకు అత్యున్నత గౌరవం లభించిందని దీనితో మాపై బాధ్యత మరింత పెరిగిందని విద్యార్థులకు పాఠ్యంశాల బోధనతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.సందర్భంగా వారిని అభినందించిన వారిలో పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్,గౌరవ అధ్యక్షులు అర్జున్ నాయక్,పిఆర్టీయూ బాధ్యులు గండి. కరుణాకర్, జి.వెంకన్న, గుర్రం.వెంకన్న యాదగిరి,వెంకటయ్య,గుండ్ల వెంకన్న,రవి,భరత్,విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## పిఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్గా "బొమ్మరాతి సాయిలు"



**తొలిఅక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 08:** పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా బొమ్మరతి సాయిలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.నెల్లికుదురు మండలం శ్రీరామగిరి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మరతి సాయిలును రాష్ట్రపి ఆర్టియు సమావేశం హైదరాబాద్ లో జరిగిన అసోషియేటెడ్ సమావేశంలో ఈమేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సాయిలు గతంలో మండల ప్రధాన కార్యదర్శిగా ,స్టేట్ పి ఆర్ టి యు వైస్ ప్రసిడెంట్ గా సంఘ బాధ్యులుగా సమర్థవంతంగా విధులు నిర్వహించారు.నా ఎన్నికకు సేకరించిన రాష్ట్ర జిల్లా మండల భాద్యులకు నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సాయిలు కృతజ్ఞతలు తెలియ జేశారు.

## నరేష్ రెడ్డి మరణం తీరని లోటు

**- ఆయన రాజకీయ ప్రస్థానం ఒక చరిత్ర**

**- కుటుంబ సభ్యులను పరామర్శించిన రేసు సత్తిరెడ్డి**



**తొలి అక్షరం/మరిపెడ, అక్టోబర్ 8:** నూకల నరేష్ రెడ్డి మరణం తీరని లోటు ఆయన రాజకీయ ప్రస్థానం ఒక చరిత్ర అనారోగ్య సమస్యతో మృతి చెందిన రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన రేసు సత్తిరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూకల నరేష్ రెడ్డి మరణం ఈ రాష్ట్ర ప్రజలకి మరియు ఈరాజకీయ పార్టీలను మోసం చేసిన నాయకులు ఉన్నారు కానీ మొదటిసారి రాజకీయ పార్టీల చేతిలో మోసపోయిన నాయకుడిని చూస్తున్నాం అన్నారు ఆయనకి పార్టీ ఏ బాధ్యత అప్పగించిన తూచా తప్పకుండా గెలుపు కోసం అహర్నిశలు రాత్రింబవళ్లు కష్టపడే వారని అలాంటి వ్యక్తులు ఈ సమాజంలో చాలా తక్కువగా ఉంటారు అని ఇలాంటి మంచివారిని దేవుడు తొందరగా తీసుకుపోతాడు అని చరిత్రలో నిలిచిపోయే పేరుగా నరేష్ రెడ్డి మిగిలిపోతాడు అని అన్నారు వారి వెంట ఆర్ఎస్ ప్లాజా కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

## అమ్మమ్మ పాడేమోసి వీడ్కోలు పలికిన మనవడు

**- పాడేమోసి తనకు అమ్మమ్మపై ఉన్న ప్రేమను చాటుకున్నాడు**

**తొలి అక్షరం/మరిపెడ, అక్టోబర్ 8:** మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండలం పెరుమండ్లసంకిస గ్రామంలో ఆకాల మరణంతో చనిపోయిన గంట ఎల్లమ్మ (92) స్వర్గస్తులయ్యారు విషయం తెలుసుకున్న మనవడు భౌతికకాయాన్ని సందర్శించి వారి అంతిమ యాత్రలో పాల్గొన్న బీచ్ రాజు పల్లి గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ చిదుముల సంతోష్ వారి వెంట తిరుమలేష్ రాంబాబు రమేష్ ఎల్లయ్య వీరన్న నాగయ్య ఉపేందర్ అశోక్ తేజ కర్ణకర్ తదితరులు ఉన్నారు.



## ఏడుపాయల్లో వైభవోపేతంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**- శ్రీ దుర్గా దేవిగా వన దుర్గామాత దర్శనం**

**- దర్శించుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు**









**తొలి అక్షరం/పాపన్నపేట, అక్టోబర్ 8:** తెలంగాణలోని అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వన దుర్గాభవాని మాత సన్నిధిలో దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు శ్రీ వన దుర్గాభవాని మాత శ్రీ దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ అర్చకులు దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక గోకుల్ షెడ్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవ మండపం నుంచి భక్తులు బోనాలు తీసుకుని రాజగోపురం వద్దకు డప్పు చప్పుళ్ల మధ్య తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు హాజరై అమ్మవారిని దర్శించుకుని బోనాలు తీసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఆలయ ఈవో చంద్రశేఖర్, పాపన్నపేట సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కుమ్మరి జగన్, ఏడుపాయల మాజీ చైర్మన్ బాల గౌడ్, మాజీ ఎంపీపీ పుల్లన్నగారి చందన-ప్రశాంత్ రెడ్డి, గంగారెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ మరియు మండల పరిధిలోని వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.**రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి: ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి...** రాష్ట్రంలో ఎల్లప్పుడూ వర్షాలు బాగా పడుతూ పంటలు బాగా మండి రాష్ట్రము రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నట్లు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి వెల్లడించారు. దుర్గామాత కరుణ కటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు ఆయన తెలిపారు.

## ఎంఎస్ ఎంఈ కొత్త విధానంలో మహిళలు, దళితులకు ప్రాధాన్యత: ఐటీ మంత్రి



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 8:** రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మధ్య, చిన్న తరహా,సూక్ష్మ పరిశ్రమల (ఎంఎస్ ఎంఈ) విధానంలో మహిళలు, వెనకబడిన తరగతుల వారు, దళిత పారిశ్రామిక వేత్తలకు నిర్దేశించిన ప్రయోజనాలు అందేలా చూడాలని ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. మంగళవారం నాడు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో జరిగిన రాష్ట్ర స్థాయి జిల్లా పరిశ్రమల కేంద్రాల జనరల్ మేనేజర్ల సమావేశంలో ప్రసంగించి కొత్త పాలసీ అమలుకు సంబంధించి దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల సిఎం విడుదల చేసిన ఎంఎస్ ఎంఈ కొత్త విధానం హ్యాండ్ బుక్ ను ఆవిష్కరించారు. ఇందులో ఎంఎస్ ఎంఈ పథకాల వివరాలు, ప్రభుత్వ రాయితీలు,రుణాలు పొందేందుకు ఉండాల్సిన అర్హతలు,దరఖాస్తు చేసే విధానంతో సహా అన్ని వివరాలు ఉన్నాయని శ్రీధర్ బాబు వెల్లడించారు.పరిశ్రమల ఏర్పాటులో వృద్ధి సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ఎంఎస్ ఎంఈ ల అధికారులు సమన్వయంతో పనిచేయలని ఆదేశించారు.బిసీలు ప్రధాన లబ్దిదారులుగా ఉన్న పిఎం విశ్వకర్మ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు.మరో పదేళ్లలో రాష్ట్ర బడ్జెట్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు పరిశ్రమల శాఖదే కీలక బాధ్యత అని ఆయన చెప్పారు.రాష్ట్రంలో క్లస్టర్ల అభివృద్ధి కోసం, కేంద్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోవడంపై పరిశ్రమల శాఖ అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. జైకా మద్ధతుతో చేపడుతున్న ఎంఎస్ ఎంఈ పథకాలు గరిష్ట స్థాయిలో కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలని శ్రీధర్ బాబు కోరారు. ఎంఎస్ ఎంఈ కోసం అందుబాటులో పలు స్కీములు, మార్కెటింగ్ పద్ధతులు,శిక్షణకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర,రాష్ట్ర పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ప్రెజెంటేషన్ ఇచ్చారు.రాష్ట్ర పరిశ్రమల శాక కమిషన్ డా.మల్సూర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు ఎస్. స్వామినాథన్, రామానంద శుక్లా,గౌరి మోన్వాని,ఆర్. శ్రీనివాస్, రవివర్మ, బావయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ రైస్ పట్టువేత...



**తొలి అక్షరం/రామగుండము,అక్టోబర్ 8:** పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాసులు .ఐపీఎస్., (ఐజీ) ఆదేశాల మేరకు ఈరోజు పెద్ద పల్లి పోలీస్ స్టేషన్ పరిధి చుట్టప్రక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి బైరి లక్ష్మణ్ అనే వ్యక్తి యొక్క ఇంటిని వద్ద కిరాణం లో అట్టి పిడియస్ బియ్యన్ని నిల్వ ఉంచారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్సు ఎస్ఐ రాజేష్ , సిబ్బంది తో కలిసి తనిఖీ నిర్వహించగా సుమారు 18 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ స్వాధీన పరుచుకోవడం జరిగింది. విచా రణ నిమి త్తం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ వారికీ అప్పగించడం జరిగింది.

## మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు

**- అమ్మవారి దర్శనం చేసుకున్న రేసు సత్తిరెడ్డి**



**తొలి అక్షరం/మరిపెడ, అక్టోబర్ 08:** దుర్గమ్మ వారు శ్రీ మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా రేసు సత్తిరెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో ఉన్న ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు అమ్మవారికి రూ.50 నుంచి మొదలుకొని రూ 500 నూతన కరెన్సీ నోట్లతో వివిధ రూపాల్లో మలిచి మండపంలో అలంకరించారు చాలా మందితో భవాని దీక్షని ( మాల) స్వీకరించి అత్యంత నిష్టగా అమ్మవారి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అమ్మవారిని ఆరాధించేందుకు శరన్నవరాత్రులు విశేషమైనవి. ఈ నవరాత్రుల్లో అమ్మవారిని 9 అలంకారాల్లో పూజించారు. ఈ సందర్భంగా తొమ్మిది రకాల నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు. ఆ క్రమంలో ఆరో రోజు అంటే.. ఆశ్వయుజ మాస శుక్ల పక్ష షష్టి రోజు.. దుర్గమ్మ వారు.. శ్రీమహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఆరో రోజు.. ఈ అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మ వారు అమ్మవారిని ఆరాధించేందుకు శరన్నవరాత్రులు విశేషమైనవి. ఈ నవరాత్రుల్లో అమ్మవారిని 9 అలంకారాల్లో పూజిస్తారు. ఈ సందర్భంగా తొమ్మిది రకాల నైవేద్యాలను అమ్మవారికి సమర్పిస్తారు. ఆ క్రమంలో ఆరో రోజు అంటే.. ఆశ్వయుజ మాస శుక్ల పక్ష షష్టి రోజు.. దుర్గమ్మ వారు.. శ్రీమహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ రోజు అమ్మవారికి గులాబీ రంగు వస్త్రంతో అలంకరిస్తారు.బెల్లముతో చేసిన క్షీరాన్నాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు.అమ్మవారిని లక్ష్మీ అష్టోత్తర శతనామావళి, లక్ష్మీ అష్టకంతో భక్తులు పూజిస్తే.. విశేష ఫలితాలుంటాయని శాస్త్ర పండితులు చెప్తున్నారు. ఇప్పటికే గత ఐదు రోజులు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చిన సంగతి తెలిసిందే. ఓం శ్రీ మహాలక్ష్మీ దేవియే నమ: అని మంత్రం చదివినా చాలు అమ్మవారు అనుగ్రహిస్తారని చెబుతున్నారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వేడుకల్లో నాయిని నీలిమ రెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్8:** హనుమకొండ డీసీసీ భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమారెడ్డి,కార్పొరేటర్ సయ్యద్ విజయ రాజాలి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సోమా కరుణ శ్రీ, రాణి,జిల్లా లీగల్ సెల్ అధ్యక్షురాలు గడప రమాదేవి, ప్రధాన కార్యదర్శులు అనిత,కొంటె సుకన్య,బత్తుల స్వాతి,లహరి,జిల్లా మహిళా నాయకులు సమతా, స్వప్న, యూత్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు శ్వేత,మండల అధ్యక్షురాలులు నీలం రజిని,మండల ఎస్సి సెల్ అధ్యక్షురాలు తాళ్లపెల్లి మేరీ,బ్లాక్ అధ్యక్షురాలు బొంత సుజాత, మానుక విజయ,గాండ్ల శ్రావంతి,డివిజన్ అధ్యక్షులు,తేల్ల సుగుణ, మున్ని ,ఇందిరా, రాజేశ్వరి, మానస, రమణి, రజిత,ఝాన్సీ,సుగుణ,స్వరూప,కళ్యాణి, సృజన,స్వాతి, లత, మౌనిక,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ కన్వెన్షన్ కూల్చినందుకే కోర్టుకు నాగార్జున విషయాలన్నీ బయటకు తీస్తున్నాం: కొండా సురేఖ లాయర్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్8:** కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శ.నాగార్జునపై చేసిన వ్యాఖ్యలను కొండా సురేఖ వెనక్కి తీసుకున్నారని వెల్లడి.ఆర్టీఐ ద్వారా నాగార్జున విషయాలు బయటకు లాగుతున్నామన్న లాయర్.ఎన్ కన్వెన్షన్ సెంటర్ను కూల్చివేసినందుకు నాగార్జున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, ఆయనపై కూడా తాము పరువునష్టం దావా వేస్తామని కొండా సురేఖ తరఫు న్యాయవాది తెలిపారు. అఫైర్ల గురించి కేటీఆర్, కేసీఆర్కు బాగా తెలుసునని వ్యాఖ్యానించారు.నాంపల్లి కోర్టు ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కొండా సురేఖ మెదక్ ఇంఛార్జ్ మంత్రిగా ఉన్న సమయంలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు గౌరవ సూచకంగా ఆమె మెడలో నూలు వస్త్రాన్ని కప్పారని, కానీ దానిని బీఆర్ఎస్ సోషల్ మీడియా అనుచితంగా చూపించిందన్నారు.ఫోన్ ట్యాపింగ్లో ఎన్నో విషయాలు వెలుగు చూశాయన్నారు.నాగచైతన్య, సమంత విషయంలో నాగార్జున గురించి మాట్లాడిన కొండా సురేఖ ఆ తర్వాత తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారని గుర్తు చేశారు. బీసీ మంత్రి కొండా సురేఖపై, ప్రభుత్వంపై బురదజల్లే ఉద్దేశంతో నాగార్జున పరువునష్టం దావా వేశారని ఆరోపించారు. నాగార్జున వేసిన కేసులో ఏమీలేదన్నారు.నాగార్జున విషయాలను బయటకు తీస్తున్నాం.నాగార్జున వేసిన పరువునష్టం దావా కేసులో వాదనలు విన్న కోర్టు విచారణను నేటికీ వాయిదా వేసిందన్నారు. టీపీసీసీ లీగల్ సెల్ పక్షాన తాము నాగార్జునకు సంబంధించిన అన్ని విషయాలను ఆర్టీఐ ద్వారా బయటకు తీస్తున్నామన్నారు. ఆ తర్వాత నాగార్జునపై తాము పరువునష్టం కేసు వేస్తామన్నారు.



# రిజ్వాన్ పేరిట అవమానకరమైన రికార్డు



ముల్తాన్ టెస్టులో పాకిస్థాన్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ మహ్మద్ రిజ్వాన్‌కు చాలా ఘోరం జరిగింది. ముల్తాన్‌లోని పటా పిచ్‌పై ఖాతా తెరవకుండానే ఈ ఆటగాడు ఔటయ్యాడు. రిజ్వాన్‌కు లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ జాక్ లీచ్ పెవిలియన్ దారి చూపించాడు. ఈ ఆటగాడు 12 బంతులు ఆడాడు. అతని బ్యాట్ నుంచి ఒక్క పరుగు కూడా రాలేదు. ముల్తాన్ టెస్టులో సున్నాతో అవుటైన తర్వాత, రిజ్వాన్ తన పేరిట ఒక అవమానకరమైన రికార్డును కూడా సృష్టించాడు. స్వదేశంలో 12 బంతులు ఆడి ఖాతా తెరవడంలో విఫలమైన పాకిస్థాన్ తొలి వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిజ్వాన్ నిలిచాడు. పాకిస్థాన్ తరపున అత్యధిక బంతులు ఆడి ఖాతా తెరవని జాబితాలో వసీం బారీ అగ్రస్థానంలో ఉన్నాడు. 1973లో ఆస్ట్రేలియాపై 13 బంతుల్లో కూడా ఖాతా తెరవలేకపోయాడు. కమ్రాన్ అక్మల్ విదేశీ గడ్డపై రెండుసార్లు 13 బంతుల్లో డకౌట్ చేసిన రికార్డును కూడా సృష్టించాడు. అయితే పాకిస్తాన్‌లో 12 బంతులు ఆడిన తర్వాత డకౌట్ అయిన మొదటి వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిజ్వాన్. ఇంగ్లండ్‌పై మహ్మద్ రిజ్వాన్ సున్నాతో ఔట్ అయిన వెంటనే, అభిమానులు అతనిని ట్రోల్ చేయడం ప్రారంభించారు. ముల్తాన్ పిచ్ చాలా ఫ్లాట్‌గా ఉన్నందున అభిమానులు కూడా కోపంగా ఉన్నారు. అక్కడ నసీమ్ షా కూడా 33 పరుగులు చేసి బ్యాటింగ్ చేస్తున్నప్పుడు అతనికి ఎలాంటి ఇబ్బంది కలగలేదు. మరోవైపు రిజ్వాన్ చాలా బ్యాడ్ షాట్ ఆడుతూ వికెట్ కోల్పోయాడు. జాక్ లీచ్ వేసిన బంతిని మిడ్ ఆఫ్ ఓవర్లో ఫోర్ కొట్టేందుకు రిజ్వాన్ ప్రయత్నించాడు. కానీ, బంతి నేరుగా క్రిస్ వోక్స్ చేతిలోకి వెళ్లింది. రిజ్వాన్ మాత్రమే కాదు, బాబర్ ఆజం కూడా ముల్తాన్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆడలేదు. బాబర్ 30 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు మ. క్రిస్ వోక్స్ చేతిలో ఎల్‌బిడబ్ల్యుగా ఔటయ్యాడు. మరోవైపు సౌద్ షకీల్ 82 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ షాన్ మసూద్ అత్యధికంగా 151 పరుగులు చేశాడు. ఓపెనర్ అబ్దుల్లా షఫీక్ కూడా 102 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు.

# న్యూజిలాండ్‌తో టెస్ట్‌ల సిరీస్‌కు సిద్ధమైన టీమిండియా

## - నితీష్ కుమార్ రెడ్డిని ఎంపిక చేసే ఛాన్స్




బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన టీమిండియా.. న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌కు సిద్ధమైంది. అక్టోబర్ 16 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025లో భాగంగా జరుగుతున్న ఈ సిరీస్‌లో విజయం సాధించడం టీమిండియాకు కీలకం. డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్ దక్కాలంటే తదుపరి 8 టెస్ట్‌ల్లో టీమిండియా 3 విజయాలు సాధించాలి. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు న్యూజిలాండ్‌తో సిరీస్ టీమిండియాకు సన్నాహకంగా ఉండనుంది. ఆస్ట్రేలియా పర్యటనను దృష్టిలో పెట్టుకొనే న్యూజిలాండ్ సిరీస్‌కు భారత జట్టును సెలెక్టర్లు ఎంపిక చేయనున్నారు. మహమ్మద్ షమీ రీఎంట్రీ ఇస్తాడా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. చీలమండ గాయం, సర్జరీతో దాదాపు ఏడాదిగా షమీ జట్టుకు దూరంగా ఉన్నాడు. ప్రస్తుతం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్‌సీఏ)లో ఫైనల్ రిహాబిలిటేషన్ తీసుకుంటున్నాడు. ఫిట్‌నెస్ టెస్ట్‌లు క్లియర్ చేస్తే టీమిండియాకు ఎంపికవ్వనున్నాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తేనే షమీని భారత జట్టుకు ఎంపిక చేస్తామని, అతని విషయంలో తొందరపాటు నిర్ణయం తీసుకోమని ఓ బీసీసీఐ అధికారి వెల్లడించాడు. షమీ మరోసారి గాయపడ్డాడని వార్తలు రాగా.. అతను ఘాటుగా స్పందించాడు. అసత్య వార్తలంటూ కొట్టి పారేసాడు. ఈ క్రమంలోనే షమీ రీ ఎంట్రీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు మహమ్మద్ సిరాజ్ తడబడుతుండటంతో షమీ ఎంట్రీతో టీమిండియా పేస్ బలం పెరుగుతుందనే అభిప్రాయం కలుగుతోంది. సేమ్ టీమ్ కొనసాగింపు.. ఒకవేళ షమీ.. న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపికవ్వకపోతే... నవంబర్ చివర్లో సౌతాఫ్రికాతో జరిగే టీ20 సిరీస్‌కు ఎంపికయ్యే ఛాన్స్ ఉంది. మొత్తానికి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024కి షమీని ఎంపిక చేయాలనే ప్రయత్నాల్లో బీసీసీఐ ఉంది. ఇక షమీ వ్యవహారం మినహా జట్టు ఎంపికలో ఎలాంటి సమస్యలు సెలెక్టర్లకు లేవు. బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ ఆడిన జట్టునే దాదాపు కొనసాగించే అవకాశం ఉంది. రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్‌లు బ్యాటింగ్ విభాగం బాధ్యతలు మోయనుండగా.. వికెట్ కీపర్లుగా రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్ ఎంపికవ్వనున్నారు. బౌలింగ్ విభాగంలో మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, ఆకాశ్‌దీప్ కొనసాగనున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్లుగా అశ్విన్, జడేజా, అక్షర్ పటేల్ ఎంపికవ్వనుండగా.. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్.. ఎక్స్‌ట్రా పేసర్ యశ్ దయాల్‌ను కొనసాగించవచ్చు. యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని ఈ సిరీస్‌కు ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయి. ఆస్ట్రేలియా పర్యటనకు బెంచ్ బలాన్ని పెంచాలనే యోచనలో ఉన్న టీమిండియా.. అందులో భాగంగానే పేస్ ఆల్‌రౌండర్ అయిన నితీష్ కుమార్ రెడ్డిని ఎంపిక చేసే ఛాన్స్ ఉంది. మరోవైపు పేస్ ఆల్‌రౌండర్ అయిన శార్దూల్ ఠాకూర్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో అతని స్థానాన్ని నితీష్ కుమార్ రెడ్డితో భర్తీ చేయాలనే ఆలోచనతో టీమిండియా మేనేజ్‌మెంట్ ఉన్నట్లు సమాచారం. స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌లకు మరోసారి నిరాశే ఎదురవ్వనుంది. ఇప్పటికే అయ్యర్.. ముంబై రంజీ టీమ్‌కు ఎంపికయ్యాడు. రంజీ ట్రోఫీలో ఈ ఇద్దరూ నిలకడగా రాణిస్తే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ఎంపికవ్వచ్చు. **న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌కు భారత జట్టు:** రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్(కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజాన, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, జస్‌ప్రీత్ బుమ్రా, యశ్ దయాల్, మహమ్మద్ షమీ, నితీష్ కుమార్ రెడ్డి

# తండ్రి కాబోతున్న అక్షర్ పటేల్



టీమిండియా ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ తండ్రి కాబోతున్నట్లు తెలిపాడు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. తన భార్యతో కలిసి ఓ ఫోటోను షేర్ చేశాడు. ఈ 30 ఏళ్ల ఆల్ రౌండర్ అక్టోబర్ 7న సోషల్ మీడియాలో తన భార్య మేహా పటేల్ తమ మొదటి బిడ్డకు జన్మనివ్వబోతున్నాడనే వార్తను పంచుకున్నారు. అక్షర్ వీడియోకు "గొప్ప సంతోషం వస్తోంది" అని క్యాప్షన్‌ను జత చేశాడు. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అక్షర్‌కు అభినందనలు తెలుపుతూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. జనవరి 2023లో వడోదరలో జరిగిన ఒక విలాసవంతమైన వేడుకలో డైటీషియన్ మేహాతో అక్షర్ వివాహం చేసుకున్నాడు. ఇటీవల, కపిల్ శర్మ షోలో కనిపించిన సమయంలో, అక్షర్ తనకు కు కొన్ని 'శుభ' రావచ్చని ఇన్‌డైరెక్ట్‌గా చెప్పాడు. 'అవును, అలా జరగవచ్చు! నా ఫేవరెట్ హీరోయిన్ దీపికా పదుకొనే అని నేను ముందే చెప్పాను. ఆమె వైపు ఏదో మంచి జరిగింది కాబట్టి, నేను కూడా కొన్ని శుభవార్తలను పంచుకుంటాను' అని అక్షర్ షోలో చెప్పాడు. యూఎస్, కరేబియన్‌లలో జరిగిన %ు%20 ప్రపంచ కప్‌లో అక్షర్ అద్భుతంగా ఆడాడు. అటు బౌలింగ్‌లో ఇటు బ్యాటింగ్‌లో రాణించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన సెమీ-ఫైనల్‌లో అతను భారతదేశం తరపున ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అతను 23 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు తీసుకున్నాడు. అలాగే అతను 31 బంతుల్లో 47 పరుగులు చేసి భారత్ గెలుపు కీలక ప్రాత పోషించాడు.

# ఈడీ విచారణకు కాంగ్రెస్ నేత అజారుద్దీన్



హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ కమిటీ వరింగ్ ప్రెసిడెంట్, హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు, భారత క్రికెట్ మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు హాజరయ్యారు. హెచ్‌సీఏలో రూ.20 కోట్ల మోసం వ్యవహారంలో ఇటీవల ఆయనకు ఈడీ నోటీసులు జారీచేసింది. దీంతో మంగళవారం హైదరాబాద్‌లోని ఆ సంస్థ కార్యాలయంలో విచారణకు వచ్చారు. ఈ సందర్భంగా అజహర్ మాట్లాడుతూ.. తనపై వచ్చినవి తప్పుడు ఆరోపణలని చెప్పారు.2019 నుంచి 2023 వరకు హెచ్‌సీఏలో జరిగిన అక్రమాలపై ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో పలు ఫిర్యాదులు ఉన్నాయి. వీటికి తోడు ఉప్పల్ స్టేడియంలో హెచ్‌సీఏ అక్రమాలపై ఏసీబీ అధికారులు సైతం పలు ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశారు. వీటి ఆధారంగా ఈడీ అధికారులు ఈసీఆర్ నమోదు చేశారు. అజారుద్దీన్ పదవీకాలంలో క్రికెట్ బాల్స్, బకెట్ చైర్స్, జిమ్ పరికరాలకు కొనుగోళ్లలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలోనే హెచ్‌సీఏలో అక్రమాలపై ఈడీ నజర్ పెట్టింది. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయిలో హెచ్‌సీఏలోని అక్రమాలపై విచారణకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. కాగా ఇదే కేసులో మాజీ క్రికెటర్లు అర్షద్ అయూబ్, శివలాల్ యాదవ్‌ను గత డిసెంబర్‌లో ఈడీ అధికారులు విచారించారు. **గతంలోనూ విచారణ..** ఇదే రూ.20 కోట్ల అంశానికి సంబంధించి హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్‌కు ఈడీ అధికారులు గత డిసెంబర్‌లో నోటీసులు జారీ చేశారు. ఈ ఏడాది జనవరి మొదటి వారంలో ఈడీ ఎదుట హాజరుకావాలని వినోద్‌కు నోటీసులు పంపి, విచారించారు. ఉప్పల్ స్టేడియం మరమ్మతుల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడి నిధులు స్వాహా చేశారని, అవినీతి నిరోధక శాఖ మూడు కేసులు నమోదు చేసింది. ఈ కేసుల ఆధారంగా మనీ లాండరింగ్ చట్టం కింద మరో కేసును నమోదు చేసిన ఈడీ దర్యాప్తు చేపట్టింది. ఇదే వ్యవహారంలో గత నవంబర్‌లో తెలంగాణ వ్యాప్తంగా 9 చోట్ల సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో డాక్యుమెంట్లు, డిజిటల్ పరికరాలు, రూ.10,39,000ల నగదును ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.


# సన్‌రైజర్స్ హైదరాబాద్ రిటెన్షన్ లిస్ట్ సిద్ధం



ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటెన్షన్ రూల్స్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి( బీసీసీఐ) ప్రకటించింది. అనూహ్యంగా మొత్తం ఆరుగురి ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. ఇందులో గరిష్టంగా ఐదుగురు క్యాప్డ్ ప్లేయర్లు, ఇద్దరు అన్‌క్యాప్డ్ ప్లేయర్లను తీసుకునేందుకు అవకాశం కల్పించిందివిదేశీ ఆటగాళ్ల రిటెన్షన్‌పై ఎలాంటి పరిమితి విధించలేదు. టీమ్ పర్స్ వాల్యూను రూ. 120 కోట్లకు పెంచారు. ఆరుగురి ఆటగాళ్లను నేరుగా రిటైన్ అయినా చేసుకోవచ్చు లేదా ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా అయినా తీసుకోవచ్చు. రిటైన్ చేసుకునే ఆటగాళ్లకు వరుసగా రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు, రూ. 11 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. నాలుగు, ఐదో ఆటగాడిని తీసుకోవాలనుకుంటే తిరిగి రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు చెల్లించాలి. అక్టోబర్ 31లోపు రిటెన్షన్ జాబితాలను సమర్పించాలని 10 ఫ్రాంచైజీలను బీసీసీఐ ఆదేశించింది. దాంతో ఫ్రాంచైజీలన్నీ రిటెన్షన్ లిస్ట్‌పై ఫోకస్ పెట్టాయి. విదేశీ ఆటగాళ్ల రిటెన్షన్‌పై పరిమితి విధించవద్దని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్ చేసిన రిక్వెస్ట్‌ను బీసీసీఐ పరిగణలోకి తీసుకోవడం ఆ జట్టుకు కలిసొచ్చే అంశం. ఈ ఏడాది డిసెంబర్‌లో మెగా వేలం జరగనుండగా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ వ్యూహాత్మకంగా ఆటగాళ్లను రిటైన్ చేసుకోనుంది. టీమ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌ను తొలి ఆటగాడిగా రూ. 18 కోట్లకు అట్టిపెట్టుకోనుంది. టీమ్ కెప్టెన్‌గా... బౌలర్‌గా.. బ్యాటర్‌గా ప్యాట్ కమిన్స్ సన్‌రైజర్స్‌కు కీలకం కానున్నాడు. రెండో ప్లేయర్‌గా విధ్వంసకర బ్యాటర్ కమ్ వికెట్ కీపర్ హెన్రిచ్ క్లాసెన్‌ను రూ. 14 కోట్లకు రిటైన్ చేసుకోవచ్చు. అయితే రెండో ప్లేయర్‌గా ట్రావిస్ హెడ్‌ను కూడా పరిగణలోకి తీసుకోవచ్చు. కానీ వేలంలో అతను రూ. 10 కోట్ల కంటే ఎక్కువ ధర పలికే అవకాశం లేదు కాబట్టి అతని కోసం రిటెన్షన్ కార్డ్ ఉపయోగించవచ్చు. మూడో ప్లేయర్‌గా రూ. 11 కోట్లు విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మను సన్‌రైజర్స్ రిటైన్ చేసుకోనుంది. ట్రావిస్ హెడ్‌తో పాటు యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి కోసం ఆర్‌టీఎమ్ కార్డ్ ఉపయోగించనున్నారు. ఈ ఇద్దరిని రూ. 25 కోట్లలోపు తీసుకోవాలనే కావ్య మారన్ వ్యూహం. ముగ్గురు ప్లేయర్లను నేరుగా.. మరో ముగ్గురి కోసం రిటెన్షన్ కార్డ్ వాడుకోవచ్చు. వేలంలో భారీ డబ్బుతో బరిలోకి దిగాలనేది సన్‌రైజర్స్ వ్యూహం.

# జులానాలో వినేష్ ఫొగాట్ విజయం

హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. జులానా స్థానం నుంచి పోటీ చేసిన భారత స్టార్ రెజ్లర్, కాంగ్రెస్ అభ్యర్థి వినేష్ ఫొగాట్ విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి యోగేష్ కుమార్‌పై వినేష్ గెలుపొందారు.ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి వీరిద్దరి మధ్య హోరాహోరీ పోటీ కొనసాగింది. ఒకానొక సమయంలో వినేష్ ఫొగాట్ వెనుకంజలోకి వెళ్లిపోయారు. ఆ తర్వాత కొద్దిసేపటికే మళ్లీ పుంజుకుని లీడింగ్‌లోకి వచ్చారు. ఆరు వేల పైచిలుకు ఓట్లతో యోగేష్‌పై రెజ్లర్ విజయం సాధించారు.మరోవైపు హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పాయి. ఇక్కడ బీజేపీ స్పష్టమైన ఆధిక్యం దిశగా దూసుకెళ్తోంది. ఇప్పటికే మ్యాజిక్ ఫిగర్‌ను దాటి అత్యధిక స్థానాల్లో ముందంజలో ఉంది. ప్రస్తుత ట్రెండ్ ప్రకారం.. బీజేపీ 49 స్థానల్లో ముందంజలో ఉండగా.. కాంగ్రెస్ 35 స్థానాల్లో లీడింగ్‌లో ఉంది. ఐఎన్‌ఎల్‌డీ రెండు స్థానాల్లో, ఇతరులు నాలుగు స్థానాల్లో ముందంజలో ఉన్నారు.



# గేమ్ చేంజర్ టీజర్ డేట్ ఛేంజ్

## - దసరాకు కాదు...దీపావళికి అంటూ తమన్ పోస్ట్




రామ్‌చరణ్– శంకర్‌ల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్' టీజర్ దసరాకు రావడం లేదు. దీపావళికి వస్తుందని తాజాగా దీనిపై సంగీత దర్శకుడు తమన్ పోస్ట్ పెట్టారు. టీజర్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దసరాకు టీజర్ రాలేదని నిరాశపడొద్దు ఫ్రెండ్స్. టీమ్ నిరంతరం ఆ పనుల్లోనే ఉంది. ప్రతినెలా ఒక లిరికల్ పాటను విడుదల చేయడం కోసం అన్ని పాటలకు లిరిక్స్ వర్క్ పూర్తి చేశాం. ఈ నెలలో అక్టోబర్ 30న ఒక పాట రానుంది. సినిమా డిసెంబర్ 20న కచ్చితంగా మీ ముందుకువస్తుంది' అని పోస్ట్ పెట్టారు. 'రా మచ్చా..' సాంగ్ వంద మిలియన్ల వ్యూస్‌ను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇక ఓ నెటిజన్‌కు రిప్లై ఇస్తూ.. దీపావళికి టీజర్ ఉంటుందన్నారు. 'దీని టీజర్ కోసం ఎంతోమంది ఎదురు చూస్తున్నారని మేం అర్థం చేసుకోగలం. ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్. అవుట్‌పుట్ కోసం ఎక్కడా రాజీపడడం లేదు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెద్దఎత్తున జరుగుతున్నాయి. దసరాకు విడుదల కాకపోతే దీపావళికి టీజర్ ఉంటుంది. దీనికి సంబంధించిన అప్‌డేట్స్ నేను ఎప్పటికప్పుడు అందిస్తుంటాను. మీరంతా అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా' అని అన్నారు. 'గేమ్ ఛేంజర్' విషయానికొస్తే.. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అద్వాణీ హీరోయిన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు సినిమాపై అంచనాలు పెంచాయి.

# పుష్ప-2 కోసం శరవేగంగా షూటింగ్



మూడేళ్ళుగా బన్నీ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న చిత్రం పుష్ప 2..అనేక కారణాల వల్ల ఈ సినిమా షూట్ ఆలస్యం అవుతూ వచ్చింది. ఈ క్రమంలో సినిమా రిలీజ్ డేట్ కూడా రెండు మూడు సార్లు మార్చారు. అందరి అభిమాన స్టార్ హీరోల నుండి సినిమాలు వస్తున్న బన్నీ ఫ్యాన్స్ కళ్ళు మాత్రం కాయలు కట్టాయి. ఈ నేపథ్యంలోనే దర్శకుడు సుకుమార్ సినిమాని జెట్ స్పీడ్‌లో ముందుకు తీసుకెళ్తున్నాడు. ఓ వైపు గ్లిమ్స్, సాంగ్స్ అప్డేట్స్‌కి మంచి ఆదరణ లభించగా.. మరో రెండు వండర్ ఫుల్ అప్డేట్స్ ఫ్యాన్స్‌లో జోష్ పెంచుతున్నాయి. పుష్ప మేకర్స్ ఇప్పటికే ఈ సినిమాని డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో షూటింగ్ లో వేగం పెంచిన దర్శకుడు సుకుమార్.. ఫస్ట్ హాఫ్ ఎడిట్ కాపీని లాక్ చేశారట. ఇక సెకండ్ హాఫ్ లో మిగిలి ఉన్న కొన్ని సన్నివేశాల షూట్ కోసం మూడు యూనిట్లు పనిచేస్తున్నాయి. ఇందులో ఒక యూనిట్ రంపచోడవరంలో పని చేస్తుండగా మరో రెండు యూనిట్లు వైజాగ్, యానాంలో పని చేస్తున్నాయి. ఎట్టకేలకు సినిమా రిలీజ్ దగ్గరపడటం, షూటింగ్ చకచకా సాగుతుండటం అభిమానులలో జోష్ పెంచింది. పుష్ప 1లో ఉన్న క్యారెక్టర్లనే ఈ సినిమాలో కొనసాగిస్తుండగా జగపతి బాబు అడిషినల్‌గా యాడ్ అయ్యారు. ఇక సినిమాలో ఒక ప్రత్యేకమైన ఐటమ్ సాంగ్ కోసం మొదట శ్రీలీలను సంప్రదించిన దిశా పటానిని ఓకే చేశారు. అయితే ఈ సినిమాలోని ఒక పోస్టర్ విషయానికొస్తే.. ఎర్ర చందనం వ్యాపారాన్ని చిటికెన వేలుపై నిలబెట్టి చేయడగలడని సూచనగా దాన్ని హైలైట్ చేస్తున్నట్టు వినిపిస్తోంది. సుకుమార్ తెరకెక్కించే ప్రతి సీన్‌కు ఓ లాజిక్, కొన్ని రిఫరెన్స్‌లు ఉంటాయి. 'రంగస్థలం'లో జగపతిబాబు పాత్రకు పామును రిఫరెన్స్‌గా తీసుకున్నారు. సినిమా ప్రారంభంలో పామును ఏ విధంగా అయితే కొట్టి చంపుతారో అలాగే జగపతిబాబుని కూడా అలాగే కొట్టి చంపినట్లు చూపించారు. మరి ఇప్పుడు అల్లు గోరును హైలైట్ చేయడం వెనుక ఏముందో సుకుమార్ చెబితేనే బాగుంటుంది.




# అసలు కథంతా పార్ట్-2లోనే ఉంది

## - దేవర దర్శకుడు కొరటాల శివ వెల్లడి

కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన సినిమా 'దేవర'ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి మంచి విజయాన్ని అందుకొని ఎన్టీఆర్ అభిమానుల్లో జోష్ నింపింది. దీనికి కొనసాగింపుగా పార్ట్ 2 రానుందని దర్శకుడు గతంలోనే ప్రకటించారు. తాజాగా కొరటాల శివ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'దేవర 2' గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. దీంతో అభిమానుల అంచనాలు రెట్టింపయ్యాయి. 'పార్ట్ 2లో జాన్వీ పాత్ర అసాధారణంగా ఉంటుంది. ఆశ్చర్యపోతారు. మొదటిభాగం కంటే రెండోభాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుంది. సినిమా చూసే ప్రేక్షకులు సీట్ ఎడ్జికి వస్తారు. ఒక దర్శకుడిగా నేను పార్ట్ 2 విషయంలోనూ ఎంతో నమ్మకంగా, ఆసక్తిగా ఉన్నాను. కథలో అసలు మలుపు పార్ట్ 2లోనే ఉంది. ప్రతీ పాత్ర హైలో ఉంటుంది. ఎన్టీఆర్ అభిమానులందరికీ ఒక్కటే చెబుతున్నా.. పార్ట్1లో మీరు చూసింది 10 శాతమే.. రెండో భాగంలో 100శాతం చూస్తారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుంది. కొన్ని సన్నివేశాలు మీరు జీవితంలో మర్చిపోలేని అనుభూతిని అందిస్తాయి. ఈ విషయంలో ప్రామిస్ చేస్తున్నాను. తారక్ నటన గురించి చెప్పాల్సిన అవసరం లేదు. అతడు తన పాత్రకు జీవం పోస్తాడు' అని కొరటాల శివ 'దేవర 2' విషయంలో ధీమా వ్యక్తంచేశారు. ఇటీవల ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎన్టీఆర్ కూడా 'దేవర 2' గురించి మాట్లాడిన సంగతి తెలిసిందే. మొదటిభాగం చిత్రీకరణ సమయంలోనే పార్ట్ 2లో కొన్ని సన్నివేశాలు షూట్ చేసినట్లు చెప్పారు. ఫస్ట్ పార్ట్ మంచి విజయం సాధించడంతో వారి బాధ్యత మరింత పెరిగిందన్నారు. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుందని తెలిపారు. కథ సిద్ధంగా ఉందని.. మెరుగులు దిద్దాలన్నారు. కొరటాల శివ 'దేవర' కోసం ఎంతో కష్టపడినట్లు తెలిపారు. సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'దేవర' ఇప్పటివరకు రూ.466 కోట్లు వసూలు చేసింది.త్వరలో రూ.500కోట్ల క్లబ్‌లోకి చేరడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

## రజనీకాంత్ సూచనతో ...

# వేట్టయాన్..కథలో మార్పు



రజనీకాంత్ హీరోగా టి.జె.జ్ఞానవేల్ తెరకెక్కించిన చిత్రం 'వేట్టయన్' భారీ అంచనాల మధ్య దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ఈ సినిమా కథ గురించి రజనీ ఓ సందర్భంలో చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. టి.జె.జ్ఞానవేల్ మొదట తీసుకువచ్చిన కథకు రజనీ మార్పులు సూచించారట. దానిలో కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ చేయమని కోరారట. కుమార్తె సౌందర్య సిఫార్సు మేరకు రజనీకాంత్ 'వేట్టయన్' కథను విన్నట్లు చెప్పారు. 'టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వంలో వచ్చిన 'జైభీమ్' సినిమా నాకెంతో నచ్చింది. కానీ, గతంలో జ్ఞానవేల్‌తో ఎప్పుడూ మాట్లాడే అవకాశం రాలేదు. 'వేట్టయన్' కథ వినమని సౌందర్య నాకు చెప్పడంతో విన్నాను. బాగుందని పించింది. అయితే, ఈ సినిమా తీయడానికి చాలా డబ్బు ఖర్చవుతుంది. అందుకే కథలో కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ చేయాలని కోరాను. 10 రోజుల సమయం అడిగాడు. 'కమర్షియల్ సినిమాగా మారుస్తాను. కానీ, నెల్సన్ దిలీప్‌కుమార్, లోకేశ్ కనగరాజ్‌ల సినిమాగా మార్చలేను. నా శైలిలో ప్రేక్షకులకు నచ్చేలా ఈ కథను మారుస్తాను' అని జ్ఞానవేల్ చెప్పాడు. 'నాకు అదే కావాలి.. లేదంటే లోకేశ్, దిలీప్‌ల దగ్గరకే వెళ్లేవాడిని కదా' అని చెప్పా. 10 రోజుల తర్వాత కథలో మార్పులు చేసి తీసుకొచ్చాడు. అది చూసి నేను ఆశ్చర్యపోయాను' అని రజనీకాంత్ తెలిపారు. ఈ సినిమాకు అనిరుధ్ మాత్రమే సంగీత దర్శకుడిగా ఉండాలని జ్ఞానవేల్ పట్టుపట్టినట్లు రజనీ గుర్తుచేసుకున్నారు. తమిళ నాడులో గతంలో జరిగిన ఓ బూటకపు ఎన్‌కౌంటర్ నేపథ్యంతో దర్శకుడు టి.జె.జ్ఞానవేల్ ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఇది రజనీకాంత్‌కు 170వ చిత్రం. ఆయన ఇందులో రిటైర్డ్ పోలీసు అధికారిగా కనిపించనున్నట్టు సమాచారం. అమితాబ్ బచ్చన్, ఫహాద్ ఫాజిల్, రానా, రితికాసింగ్, మంజు వారియర్, దుషారా విజయన్ కీలకపాత్రలు పోషించారు. తెలుగులోనూ అదే పేరుతో విడుదల కానుంది.

# వెంకీ మూవీ సీరియల్‌పై శ్రీను వైట్ల ఆసక్తి




రవితేజ హీరోగా శ్రీనువైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'వెంకీ' 2004లో విడుదలైన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకోవడమే కాదు.. ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోయే చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. అందులోని పలు సన్నివేశాలను తలచుకోవడమే ఆలస్యం ప్రేక్షకుల ముఖాల్లో నవ్వులు పూస్తాయి. తాజాగా ఈ సినిమా సీక్వెల్ ఏ హీరోతో చేస్తారనే ప్రశ్నకు శ్రీను వైట్ల సమాధానమిచ్చారు. ఆయన తాజా చిత్రం 'విశ్వం' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో 'వెంకీ' గురించి మాట్లాడారు. వెంకీ' సీక్వెల్ ఎవరితో చేస్తాననేది చెప్పడం కష్టం. అందులో నటించే హీరో కచ్చితంగా నాకు మంచి స్నేహితుడై ఉండాలి. రవితేజ నాకు మంచి ఫ్రెండ్ కాబట్టి ఆ సినిమా అంత బాగా వచ్చింది. నేను ఏ హీరోతో చేసినా వాళ్లు నాకు స్నేహితులు అవుతారు. అలాంటి రిలేషన్ ఉన్నప్పుడే సినిమా బాగా వస్తుంది. ప్రస్తుతం చాలామంది టాలెంటెడ్ హీరోలు ఉన్నారు. వాళ్లందరూ కామెడీతో అలరిస్తున్నారు. వాళ్లలో ఎవరికైనా దీని సీక్వెల్ సెట్ అవుతుంది. ఒకరి పేరు చెప్పడం కష్టం అని చెప్పారు. 2004 మార్చి 26న విడుదలైన వెంకీ సంచలనం సృష్టించింది. రవితేజ పోషించిన వెంకీ పాత్ర, హీరోయిన్ స్నేహ నటించిన శ్రావణి పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో స్థానాన్ని సంపాదించుకున్నాయి. హీరో ఫ్రెండ్స్ గ్యాంగ్ అలాగే గజాలాగా బ్రహ్మానందం, బొక్కా సుబ్బారావుగా ఏవీఎస్.. ఇలా ప్రతిఒక్కరూ వారి కామెడీతో అదరగొట్టారు. ముఖ్యంగా ట్రైన్ సీక్వెన్స్ సినిమాకే హైలైట్‌గా నిలిచింది. ఇప్పటికీ ఈ సినిమా దృశ్యాలు సోషల్ మీడియాలో షేర్ అవుతూనే ఉన్నాయి. దీనికి సీక్వెల్ రావాలని ఎంతోమంది కోరుకుంటున్నారు.

# అట్టహాసంగా జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుక.. ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము



జాతీయ చలనచిత్ర అవార్డుల కార్యక్రమం ఢిల్లీలో ఘనంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బాలీవుడ్ సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తికి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో రాష్ట్రపతి సత్కరించారు. జాతీయ అవార్డు గ్రహీతలకు అభినందలు తెలిపారు. అనంతరం బెస్ట్ చైల్డ్ అవార్డు శ్రీపత్‌కు దక్కింది. తన పుట్టిన రోజునే బెస్ట్ చైల్డ్ అవార్డును రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నాడు. ఏఆర్ రెహమాన్‌కి జాతీయ చలనచిత్ర పురస్కారం లభించింది. అయితే, రెహమాన్‌కి ఏడో జాతీయ చలనచిత్ర పురస్కారం కావడం విశేషం.పొన్నియన్ సెల్వన్ -1 చిత్రానికి బ్రహ్మాస్త్ర చిత్రానికి రజత కమలం అవార్డు, ఉత్తమ హిందీ చిత్రం గుల్‌మొహర్‌కు ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయితగా రాహుల్ వీ చిట్టెల అవార్డును అందుకున్నారు. అవార్డుల వేడుకలో గుల్‌మొహర్ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించగా.. అవార్డును నటుడు మనోజ్ బాజ్‌పాయ్ అవార్డును రాష్ట్రపతి నుంచి స్వీకరించారు. ఇక ఉత్తమ నటుడిగా రిషబ్‌శెట్టి (కాంతార), ఉత్తమ నటిగా నిత్యమేనన్ '(తిరుచిత్రబలం), ఉత్తమ నటిగా మానసి ఫరేఖ్ (కచ్ ఎక్స్‌ప్రెస్) అవార్డులను అందుకున్నారు. ఉత్తమ తెలుగుచిత్రం (కార్తికేయ2) నుంచి దర్శకుడు చందూ ముండేటి, నిర్మాత అభిషేక్ అగర్వాల్ అందుకున్నారు. కోవిడ్ 19 కారణంగా అవార్డులు ఆలస్యమైన విషయం తెలిసిందే. మలయాళ చిత్రం అట్టం ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డు దక్కింది.